నేటి దినపత్రిక **సూర్య** 17 వ
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,24 ఏప్రిల్ 2024




# అయ్యవారు మన్నించండి...

## - పురోహితునికి క్షమాపణలతో ముగిసిన వివాదం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 12న కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో ఆచెళ్ళ సూర్యనారాయణ మూర్తి శర్మ అనే పురోహితుని పట్ల కొంత మంది ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన తీరుపట్ల విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్, జయ హనుమాన్ సేవా సమితి బ్రాహ్మణ సేవా సంఘాలు, హిందూ సేవా సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. ఈ నేపథ్యంలో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ బ్రాహ్మణ పురోహిత సంఘాలు గ్రామ పెద్దల సమక్షంలో వీడియో చిత్రీకరించిన వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడిన ఆకతాయిలతోటి గ్రామ పెద్దలు కుల పెద్దల సమక్షంలో పురోహితునికి బహిరంగ క్షమాపణలు చెప్పించారు. ఈ విషయాన్ని బాధితుడు ధ్రువీకరించడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఇకమీదట ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకొంటాము అని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ హిందూ సేవా సంఘాలకు బ్రాహ్మణ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం అన్నవరం, కాకినాడ, రామచంద్రపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన హిందూ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ 5 ఏళ్ళ సంపాదన

# రూ.114.76 కోట్లు



**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానానికి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేశారు.గత అయిదేళ్ళలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114,76,78,300. ఇందుకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875, జీఎస్టీకి రూ.26,84,70,000 చెల్లించినట్లు వెల్లడించారు. తనకు అప్పులు రూ.64,26,84,453 ఉన్నాయన్నారు. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453, ప్రయివేటు వ్యక్తులు నుంచి తీసుకున్నవి రూ.46 కోట్ల 70 లక్షలు ఉన్నాయని వెల్లడించారు.రూ.20 కోట్లుపైనే పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం రూ20 కోట్లు పైగా విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17.15కోట్లు ఉన్నాయి.పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717 విరాళాలు అందచేశారు .కాగా కేంద్రీయ సైనిక్ బోర్డు రూ.1 కోటి, పి.ఎం. సిటిజెన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్‌కు రూ.1కోటి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు,శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు రూ.30,11,717, పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్‌కు రూ.2 లక్షలు ఇచ్చినట్లు వెల్లడించారు.






**జనసంద్రంగా పిఠాపురం..**పవన్ కళ్యాణ్ గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని తన నివాసం నుంచి పిఠాపురం మండల పరిషత్ కార్యాలయానికి నామినేషన్ వేసేందుకు ఓపెన్ టాప్ వాహనంలో విచ్చేసారు. వేల సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. కేవలం పిఠాపురం నియోజకవర్గమే కాదు గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన కీలక నాయకులు కూడా హాజరయ్యారు. ఆయన చేబ్రోలు నుంచి పిఠాపురంకి చేరుకోవడానికి రెండు గంటలు పైగా సమయం పట్టిందంటే ఏస్థాయిలోజనంవచ్చారో ఊహించు కోవచ్చు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఈ నామినేషన్ ఘట్టం నిలిచిపోతుం దని జనసైనికులు వెల్లడించారు. తన సీటు త్యాగం చేశారని పవన్ చెప్పే మాజీ ఎమ్మెల్యే వర్మను వెంటబెట్టుకుని ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చారు. అదేవిధంగా ప్రతిపాదకులతో కలిపి మొత్తం ఐదు మందినిలోనికి అనుమతించారు. మొత్తం పిఠాపురంనుంచిగొల్లప్రోలువరకు ట్రాఫిక్ జామ్ యింది. ట్రాఫిక్ మళ్లించినప్పటికీ అటు పిఠాపురంపట్టణంలోకివెళ్లే రహదారులు, ఇటు జాతీయ రహదారి కూడా స్తంభించిపోయింది. ఉదయం 9 గంటలకే జనం పవన్ నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఆయన వెంట ముందు వెనుక వాహనాల్లో వెళ్లేందుకు పోటీపడ్డారు. ఎలాంటి అపశ్రుతి జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

# నిబద్ధత ముఖ్యం

## -తహాశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** నిబద్ధతతో బి.ఎల్.ఓ.లు,రూట్ ఆఫీశర్లు, పనిచేయాలని వరరామ చంద్రాపురం, తహశీల్దా ర్& ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్, సయ్యద్ మౌలానా ఫాజిల్ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల విధులు నిర్వాహణలో భాగంగా సక్రమంగా విధి నిర్వహణలో ఉండాలన్నారు. ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈసమావేశంలో ఎవరి విధులు వారు నిర్వహించాలని ,దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్స్ లోకూలైన్ మేనేజ్మెంట్ పోలింగ్ బూత్‌లోఇద్దరిని నియమిస్తున్నామన్నారు. అదేవిధంగాఎప్పటికప్పుడు ఓటింగ్ పర్శనంటేజీ తెలుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఫోన్‌సిగ్నల్స్‌లేని చోట రన్నర్స్‌ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు.సెక్టార్ ఆఫీషర్స్,పోలింగ్ ఆఫీసర్స్, ఉంటారని ఎవరికీ (ఓటర్లకు)ఇబ్బంది లేకుండా అన్నీ సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈసమావేశంలో సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య ,ఆర్.ఐ.రామకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

## నవొదయలో స్వీప్ కార్యక్రమం

### - పాల్గొన్న కమీషనర్ పద్మావతి, ప్రిన్సిపాల్ కమలం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో నూరుశాతం పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం పెద్దాపురం జవహర్ నవొదయ విద్యాలయ నందు ఎంసిసి కన్వీనర్ మరియు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని దానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆమె తెలిపారు. నవొదయ ప్రిన్సిపాల్ కమలం తెలుపుతూ ఓటు యొక్క విలువను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నవొదయ విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు, మహిళా పోలీస్ కె.నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వేడెక్కిన రాజకీయం

### -దుమ్మురేపుతున్న ప్రచారం

### -ఎవరి లెక్కలు వారివే..

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఊహించినట్లుగానే ఏజెన్సీ రంప చోడవరం నియోజక వర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎవరి బలాబలాలు వారికి ఉన్నా బలహీనతలపై ఎవరికి వారు లెక్కలు వేస్తూ ముందుకెళుతున్నారు. నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక దృష్టి అంతా ప్రచారంపైనే ఎవరికి వారు గెలుపు ధీమాతో ఉన్నారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, గెలుపు ఈజీ గెలవడం కాదు ముఖ్యం భారీ మెజారిటీ కోసం,కృషిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్.డి.ఎ,కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ,నియోజకవర్గంలో కొత్త అభ్యర్థిని మిరియాల శిరీషా దేవిని, రంగంలోకి దింపింది.అభ్యర్థి కొత్తైనా ప్రసంగాల్లో ధీటుగా మాట్లాడుతూ ఓటర్ల దృష్టిని ఆకర్షిస్తోంది.ఇండియా కూటమి అభ్యర్థిగా కమ్యూనిస్టు పార్టీ లోతా రామారావును,అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిపింది.లోతా రామారావుకు ఏజెన్సీలోని ఆదివాసీల్లో (గిరిజన సంఘాల్లో) మంచి పట్టుంది.నిక్కార్సైన నాయుకుడిగా సాధారణ ప్రజల్లో కూడా నమ్మకమైన నాయకుడిగా పేరుంది.ఓట్లుఏమేరకు సాధిస్తాడనేది వేచి చూడాలి.త్రిముఖ పోటీలో ప్రచార శైలిలో సామాన్యులకు సైతం ఎవరు చేరువవుతారో చూడాలి,ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి.కొత్త పాత కలయికతో ఏజెన్సీరంపచోడవరం నియోజకవర్గంప్రచారంతో హోరెత్తిపోతో ంది.సమయందగ్గర పడుతున్న కొద్ది ప్రచారం కొత్తపుంతలు తొక్కుతోంది.ఎక్కడ చూసినా,పల్లెల్లో,పట్టణాల్లో, మండలాల్లో,ఏజెన్సీ కురుగ్రామాల్లో సైతం,విపరీతమైన ఎలక్షన్ వేడి ఎక్కిపోయింది.కొద్దిగా వాతావరణం సహాకారిస్తే ఓటింగ్ భారీగా నమోదయ్యే అవకాశాలున్నాయి.ఈఎన్నికల్లో కొత్తవిశేషం ఏమిటంటే,భారతీయ జనతా పార్టీ,(బి.జె.పీ.)చాపక్రింద నీరులా ఏజెన్సీలో సైతం కమలం జెండాలురెపరేపలాడుతున్నాయి.అరకుపార్లమెంట్ బి.జె.పీ,అభ్యర్థిగా కొత్తపల్లి గీత,(ఎన్.డి.ఏ. ఉమ్మడి అభ్యర్థిగా)పోటీ చేస్తుంది.వై.సి.పి. అభ్యర్థిగా తనుజారాణి,పోటీలో ఉంది.ఇండియా కూటమి తరపున అప్పల నర్సయ్య,పోటీలో ఉన్నారు.కొత్తపల్లి గీతకు,ఇప్పటి వరకు అద్భుతమైన పాలోయింగ్ కనిపిస్తుంది.

ప్రధానంగా పోటీ వై.సి.పి.పార్టీ, వర్సెస్ ఎన్.డి.ఏ. కూటమి,మద్య ప్రధానంగా పోటీ ఉండే అవకాశాలున్నాయి.ఐనా ఇండియా కూటమిని కూడా తక్కువ అంచనాలు వేసే అవకాశం లేదు.21రోజుల్లో తేలుతుంది.మే 13 తారీకున ఓటింగ్ తో ముగుస్తుంది.జూన్‌లో ఫలితాలు వెలువడుతాయి.

# కలిసి పనిచేస్తే..

## -ఎన్.డి.ఏ శిబిరంలో చిగురించిన జోష్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఎన్.డి.ఏ ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషా దేవి కలిసి ఎలక్షన్ క్యాంపియన్లో పనిచేస్తే ఏజెన్సీ రంపచోడవరం, నియోజకవర్గంలో సంచలనాలు క్రియేట్ చేస్తారని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ సూచన ప్రాయంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఇద్దరి కలయిక శుభపరిణామం, మని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడిగా ఇప్పటికే ప్రచారం ముమ్మరం చేశామని తెలిపారు.ఇక చంచలనాలకు రంపచోడవరం నియోజకవర్గం కేంద్ర బిందువు కానుందని ఆయన అన్నారు. ఈ ఇద్దరి నేతల కలయిక అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు.

## పిఠాపురంలో పవన్ నామినేషన్

- భారీగా తరలివచ్చిన జనసేన, టిడిపి బిజెపి శ్రేణులు
- భారీ ర్యాలీ నిర్వహించిన పవన్ కళ్యాణ్
- టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా పవన్





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్ నామినేషన్‌కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్‌నామినేషన్‌దాఖలు చేశారు. పవన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గ నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి జనసేన నాయకులు, జనసైనికులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. గొల్లప్రోలు నుండి ప్రారంభమైన పవన్ కళ్యాణ్ ర్యాలీ గొల్లప్రోలు బైపాస్ మీదుగా పిఠాపురం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రముఖ పుణ్యక్షేత్రం పాదయా జంక్షన్ వరకు సాగింది. స్థానిక టిడిపి నాయకులు ఎస్వీఎస్ఎన్ వర్మ,జనసేననాయకులుకొణిదల నాగబాబులతో కలిసి స్థానిక ఎండిఓ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ సుందర్ రెడ్డికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను పవన్ కళ్యాణ్ స్వయంగా అందజేశారు. పవన్ కళ్యాణ్ తన అఫిడవిట్లో తన ఆస్తుల విలువ రూ. 114.76కోట్లుఅని,అదేవిధంగా అప్పులు రూ. 64.26కోట్లుగా పేర్కొన్నారు. వివిధ సేవా కార్యక్రమాల కోసం సుమారు 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. పవన్ కళ్యాణ్ నామినేషన్ కార్యక్రమానికి టిడిపి, జనసేన, బిజెపిలనుండి భారీగా అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు.

## తమ్ముడి పెత్తనం..

# క్యాడర్ పలాయనం..!

- ముమ్మిడివరంలో టీడీపీ అభ్యర్థి సోదరుని తీరుపై విమర్శలు..
- ఆయన వ్యవహారశైలితోనే తలనొప్పులు..?
- ఆయనంటే ఇష్టమున్నా తమ్ముడి తీరుతో దూరమవుతున్నారా..?



**అమలాపురం/ముమ్మిడివరం,మేజర్‌న్యూస్ :**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎక్కడ చూసినా ఒకే మాట వినిపిస్తోంది.. కూటమి తరపున ఖచ్చితంగా గెలుపొందే సీటుగా ముమ్మిడివరం నియోజకవర్గం ముందు వరుసలో ఉందంటున్నారు.. అయితే ఇంత పాజిటీవ్ టాక్ ఉన్నా ఎందుకో చాలా చోట్ల క్యాడర్‌లో ఒక అసంతృప్తి అయితే కొట్టచ్చినట్లు కనిపిస్తోందట.. ఈ సంగతి పైకి చెప్పాలని ఉన్నా ఎమ్మెల్యే తరువాత ఎమ్మెల్యే అంటారంతా.. మరి మంచికోసం చెప్పాలనుకున్నది కాస్తా వికటిస్తే... అసలుకే ఎసరు వస్తుందని భయం వేస్తోందట.. ఇంతకీ ఎవరా తమ్ముడు...ఏమా కథ...అనగా అనగా ముమ్మిడివరం నియోజకవర్గం అనే కోటకు రాజుచాలామంచోడట..ఆయనగురించిఅంతా సానుకూలతేనట.. అయితే ఆయనకో సోదరుడున్నాడట.. ఆయన మంచోడే కానీ ఈయనేనండి.పెద్ద తలనొప్పి అనే పరిస్థితి చాలా చోట్ల వినిపిస్తోందట.. ఇంతకీ ఆయనంటే ఎందుకు ఈ పెదవి విరుపు.. క్యాడర్‌లో ఎందుకు ఇంతటివ్యతిరేకత.. ముమ్మిడివరంలో 2014-19 మధ్యకాలంలో ఎమ్మెల్యేగా పనిచేసింది రాజే అయినా ఆయన సోదరుడు అన్నీ తానై నడిపించారని ఎవ్వరిని కదిపినా చెబుతారు.. అయితే అప్పట్లో సోదరుని వల్ల చేదు అనుభవం రుచిచూసిన వారంతా ఇప్పుడు మాత్రం ఆయన విషయంలో లోలోనమాత్రం తీవ్ర అసంతృప్తినే వ్యక్తం చేస్తున్నారట..

**ఎందుకీ ఈ అసంతృప్తి..** ఎమ్మెల్యేను కలవాలంటే ముందు ఏ పీఏ నో కలిసి ఆయన అపాయింట్‌మెంట్ తీసుకుంటారు.. కానీ ఆయన్ను కలసినా తమ్ముడ్ని కలవండి అనడంతో అంతకు ముందు ఆయన తీరుకు విసుగుపోయిన వారు కలువలేక.. అటు ఎమ్మెల్యేకు చెప్పుకోలేక తెగ సతమతం అయ్యారట.. పైగా ఆయన మాటతీరు కూడా చాలా మందికీ నచ్చక అసంతృప్తిలో ఉంటున్నారట..అయితే పార్టీలో ఉన్నవారికి ఎలాగూ తప్పదు...కానీకూటమిఅభ్యర్థికిపూర్తి అనుకూలంగా ఉండే తటస్తులు మాత్రం కేవలం సోదరుని తీరును గుర్తుచేసుకుంటూ ఆయన మంచోడే కానీ ఆయన సోదరుడు తీరు మాకు సెట్‌కాదులే అంటూ సెటైర్లు వేస్తున్నారట... బయటవారి పరిస్థితి ఇలా ఉంటే పార్టీలో ఉన్న క్యాడర్ మాత్రం ఈయన తీరుతో విసుగెత్తి అసలు పట్టించుకోవడమే మానేశారట..పోనీఏద్కెనా చెబుదామంటే అది మంచి విషయమైనా చెబితే ఏం మాట్లాడతాడో అని భయపడి మానేస్తున్నారట.. ఇదే కొనసాగితే అభ్యర్థికి కొంచెం నష్టమే కలిగే అవకాశం లేకపోలేదని మాత్రం నియోజకవర్గం అంతా టాక్ వినిపిస్తోంది.

## పి.గన్నవరంలో కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ నామినేషన్

### -వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు

### -పూర్తి సహకారం అందిస్తున్న తెలుగు తమ్ముళ్ళు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల కూటమి అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ నామినేషన్ ర్యాలీతో పి.గన్నవరం మూడు రోడ్ల కూడలి జనసంద్రంగా మారింది. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కూటమిలోనిపార్టీలనాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా ఈ ర్యాలీకి తరలివచ్చారు. పి.గన్నవరం మండలంలోని గంటి పెదపూడి గ్రామం నుండి గిడ్డి సత్యనారాయణ నామినేషన్ ర్యాలీ భారీ జన సందోహం నడుమ ప్రారంభమైంది. అక్కడినుండి పి.గన్నవరం లోని తహసిల్దార్ కార్యాలయం వరకు గిడ్డి సత్యనారాయణ నామినేషన్ ర్యాలీ సాగింది. గ్రామ గ్రామాన ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు గిడ్డి సత్యనారాయణ, ఎన్డీఏ కూటమి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ తో, అమలాపురం పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ముఖ్య నేతలతో కలిసి నివాళులర్పించారు. పలుచోట్ల మహిళలు గిడ్డి సత్యనారాయణకు, హరీష్ మాధుర్ కు హారతులు పట్టారు. పి.గన్నవరం మండల తహసిల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకున్న అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి గిడ్డి సత్యనారాయణ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన నామినేషన్ ర్యాలీకి అధిక సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులకు, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 26న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేది శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడునని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఈ సమావేశం నందు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొననున్నారు.

## పరిశుభ్రత ప్రధాతలు పారిశుద్ధ్య కార్మికులే..

### -చాకిరీ ఎక్కువ సాలరీ తక్కువ..



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** పరిశుభ్రతకు ప్రధాతలు పారిశుద్ధ్య కార్మికులే ! వారి పాత్ర చాలా కీలకమైనది. సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా వారు చేసే సేవలువెలకట్టలేనివని బారె దుచాకిరీ,బెత్తెడుజీతంతో కాలం వెళ్లదీస్తున్నారు.అవికూడా ఖచ్చితంగా ప్రతీనెలవస్తాయా అంటే అదీలేదు.సంబంధిత అధికారులను అడిగే పరిస్థితి అసలే లేదు.చాకిరీఎక్కువ! సాలరీ తక్కువ!రోడ్లుశుభ్రంచేయాలి. డ్రైనేజీలో చెత్తసేదారం తొలిగించాలి.ఊరికి దూరంగా తీసుకువెళ్లి అక్కడ డంపు చేయాలి.ఇంత చేసినా ఫలితం లేకపోవడంతో అర్ధాకలితో నెట్టుకొస్తున్నారు.ఉద్యోగభద్రత అంతంతమాత్రంగానా?ప్రతీఇంటికి పలకరింపుతో మొదలవుతుంది వీరి ప్రయాణం.పరిశుభ్రంగా పనులు నిర్వహిస్తూ పదిమందికి ఉపయోగపడుతూవారు మాత్రంచాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.

# అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలి..

### -బ్రేక్ పడితే..తిరోగమనమే
### -నగరంలోని 41,14వార్డులలో
### గడప గడపకూ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని, నిరంతరాయంగా అభివృద్ధి కొనసాగాలని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని 41, 14 వార్డులలో 'గడప గడపకూ..' కార్యక్రమాన్ని ఎంపీ భరత్ నిర్వహించారు. ఆ వార్డుల్లోని పార్టీ నేతలు, ఇన్చార్జులు, వార్డు పెద్దలు, యువతతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్ళి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. మహిళలు హారతులతో ఎంపీకి స్వాగతం పలికారు. విజయ తిలకం దిద్ది 'విజయోస్తు' అంటూ ఆశీర్వదించారు. వృద్ధుల వద్దకు ఎంపీ వెళ్ళి వారి పాదాలకు వినయంగా నమస్కరించి దీవెనలు తీసుకున్నారు. పెన్షన్ అందుతోందా, మందులు సక్రమంగా వేసుకుంటున్నారా లేదా అని ప్రశ్నించారు. మీ కొడుకు జగనన్న సీఎంగా ఉన్నంత కాలం మీకే లోటూ రాదన్నారు. కంటికి రెప్పలా మిమ్మల్ని కాపాడుకుంటారని, మనోధైర్యంతో ఉండాలని సముదాయించారు. భరత్ ఆప్యాయంగా పలకరించేసరికి ఆ వృద్ధులు ఆనంద బాష్పాలు రాల్చారు. మా కడుపున పుట్టిన బిడ్డలు కూడా ఈ విధంగా క్షేమ సమాచారాలు అడగడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతీ నెలా ఏదో సమయంలో భరత్ ఇలా మా ఇంటికి వచ్చి మనుమడి మాదిరిగా ఆప్యాయంగా పలకరిస్తాడని, అందుకే ఆయనంటే వల్లమాలిన ప్రేమ అని, కలకాలం ఆయురారోగ్యాలతో, రాజకీయ ఉన్నత పదవుల్లో ఉండాలని ఆ వృద్ధ దంపతులు ఆశీర్వదించారు. నగరంలో ఎంపీగా చేసిన అభివృద్ధి పనులను వార్డు ప్రజలకు ఎంపీ వివరించారు. చేసిన అభివృద్ధి పనుల వివరాలను తెలియజేస్తూ ఫొటోలతో సహా ముద్రించిన కరపత్రాలను ఎంపీ భరత్ స్వయంగా అందజేసి మద్దతు కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాజమండ్రి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్నదే నా ప్రధాన సంకల్పం అన్నారు. నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయమని కోరారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలే మీ అందరి ఆశీస్సులు, మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా భరత్ కోరారు. గత ఎన్నికలలో మాదిరిగా మోసపోయి సిటీ ఎమ్మెల్యే ఎన్నికలలో పొరపాటు చేస్తే అభివృద్ధి తిరోగమన దిశగా పయనిస్తుందన్నారు. ఓటును సద్వినియోగం చేసుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి 'అభివృద్ధి'కి ఓటు వేయమని ఎంపీ భరత్ కోరారు.

### నిడదవోలు నియోజకవర్గ బిఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చైత్ర సేన్



**పెరవలి, మేజర్‌న్యూస్ :** నిడదవోలు అసెంబ్లి నియోజక వర్గానికి ఏప్రిల్ 23వ తేదీ మంగళవారం బి.ఎస్.పి. పార్టీ అభ్యర్థిగా జి. చైత్ర సేన్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్ వీ రమణ నాయక్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు బీఎస్పీ కన్వీనర్ వెన్నాపు సుధాకర్ బిఎస్పి నాయకులు బద్ద జాన్ నల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భానుడు భగ భగ....ప్రజలు విల విల

### -నిప్పుల కొలిమిని తలపిస్తున్నా రోడ్లు...
### -జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు..



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** వేసవి ఆరంభంలోనే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు.వారం రోజులుగా వేసవి ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం నుంచే వేడి గాలులు మొదలవుతున్నాయి.భానుడి తాపంతో రోడ్లన్నీ నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. బయట అడుగు పెడితే నిప్పుల కుంపట్లో పెట్టినట్లుగా ఉండడంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.మండలంలో రికార్డు స్థాయిలో వేసవి ఉష్ణోగ్రత ఉడడంతో నిత్యం రద్దీగా ఉండే రోడ్లు పగటి పూట నిర్మానుష్యంగా మారుతున్నాయి.మధ్యాహ్నంనుంచి సాయంత్రం వరకు ఎండ వేడిమితో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ముఖాలకు, తలకు రక్షణ కవచాలతో ప్రయాణికులు బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ ఏడాది ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో వృద్ధులు, చిన్నారులు మధ్యాహ్నం సమయంలో బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచిస్తున్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## కుంకుమ పూజలలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలి తిరుపతిలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలలో భాగంగా మంగళవారం దేవస్థాన ఆవరణలో కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేదపండితుల ఆధ్వర్యంలో చక్రవారి, వసంతోత్సవం, బుక్కా పండుగ కార్యక్రమాలతో పాటు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలోవేదపండితులుపెద్దింటి నారాయణా చార్యులు, పెద్దింటి పురుషోత్తమచార్యులు, గ్రామ నాయకులు, మహిళా భక్తులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాల్లో వైఎస్సార్‌సీపీదే అగ్రగామి..

### -మళ్లీ అధికారం వైకాపాదే -మంత్రి వేణు
### -17వ డివిజన్లో ఎన్నికల ప్రచారం



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో తమ ప్రభుత్వం అన్ని రంగాల్లో గత ..టిడిపి పాలనను "స్పష్టంగా" అధిగమించిందని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. స్థానిక 17వ డివిజన్లో చీకురుమిల్లి చిన్న ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణు సదరు డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందాలన్న రాష్ట్రం అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ది చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి మాటలు చెప్పకుండానే చేతల రూపంలో ప్రజల అవసరాలు తీర్చారని పేర్కొన్నారు. అటువంటి నాయకుడిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. దానికోసం ప్రజలంతా చేయవలసిందల్లా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యే చేయడం ద్వారా జగన్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ప్రజల ఆదరణ చల్లని చూపు ఉన్నంతవరకు జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఎన్ని పార్టీలు... ఎన్ని జెండాలు... ఎన్ని అజెండాలతో వచ్చిన జగన్ చరిష్మా ముందు ఎవరు నిలబడలేరని అన్నారు. 2019లో చంద్రబాబును తిరస్కరించిన ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించారని, ప్రజల అవసరాలకు తగ్గట్టుగానే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రస్తుతం అమలు చేసిన సంక్షేమ పథకాలకు దీటుగా మరిన్ని పథకాలు జగన్ అమలు చేస్తారన్నారు. అయితే ప్రజలు ఆశీర్వదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన విద్యా మేఘన



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని పాలమూరు గ్రామానికి చెందిన కర్రి విద్యా మేఘన జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించింది. శ్రీ చైతన్య స్కూల్ తాపేశ్వరం లో చదువుతున్న కర్రి విద్యా మేఘన పరీక్ష ఫలితాలలో 597/600 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానం రాష్ట్రంలో మూడో స్థానం కైవసం చేసుకుంది. సాధారణ కుటుంబంలో జన్మించిన విద్యా మేఘన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, ఉపాధ్యాయుల నిరంతర విద్యా బోధనతో విజయం సాధించినట్లు మేఘన తెలిపింది. అంతటి ఘనవిజయం సాధించిన విద్యా మేఘనకు అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందనలు తెలియజేశారు. మేఘన మరెన్నో విజయాలు సాధించాలని శాసనసభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు కర్రి అప్పారెడ్డి శ్రీమతి హేమలతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి పాల్గొన్నారు.

## వంతల రాజేశ్వరి మద్దతు టిడిపి శ్రేణులలో ఉత్సాహం



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలో గత కొన్ని రోజులుగా రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ విషయమై అనేక అవాంత రాలకు దారులు తీస్తూ ఒక మంచి శుభ పరిమాణంగా ముగింపు ఏర్పడింది. గత కొంత మందికి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని వైఎస్ఆర్ పార్టీ పెట్టిన కేసులు ఎన్నో రాజేశ్వరి మీద 11 మండలాల నాయకులు మరియు కార్యకర్తలు మీద బనాయించి తెలుగుదేశం పార్టీని ముందుకు వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తుంటే వంతల రాజేశ్వరి ధైర్యంగా ఎదుర్కొని పార్టీని కాపాడుకుంటూ వచ్చింది చివరి నిమిషం వరకు సీట్ ఇవ్వక పోయేసరికి కొంత మంది నిరుత్సాహానికి లోనై ఉన్న కానీ జోన్ 1 కోఆర్డినేటర్ దామరచర్ల సత్యా ఆధ్వర్యంలో మరియు ఇంకా పార్టీ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ నాయకత్వాన రాజేశ్వర్‌కి పార్టీలో ఒక సమూచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో జరగబోయేటువంటి ఎన్నికలు రాజేశ్వరి నాయకత్వాన నిర్వహించే విధంగా గౌరవ పెద్దలు అభ్యర్థి గెలుపు విషయంలో కృషి చేసే విధంగా హామీ ఇవ్వడంతో పార్టీని గెలిపించి చంద్రబాబుకి మంచి గిఫ్ట్‌గా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనిలో ముఖ్య పాత్ర వహించిన ఆటువంటి రాజవొమ్మంగి సీనియర్ నాయకులు శివాజీ రాజు కూనవరం మండలం చెందిన అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు మాజీ మండల అధ్యక్షుడు ప్రేమచందు అరకు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి ఐటీడీపీ మీడియా కోఆర్డినేటర్ షేక్ రసూల్ ,సర్వేశ్వరరావు రంపచోడవరం లో రెండు రోజులు మకాం వేసి కీలక పాత్ర వహించి ఉన్నారు. అలాగే 11వ మండలాల్లో కొంతమంది ముఖ్య నాయకులు కూడా ఈ యొక్క కార్యక్రమానికి హాజరవడం జరిగింది. అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కానూరి పుల్లబ్బాయి జిల్లా నాయకులు రమేష్ కనిగిరి రాంబాబు, చింతూరు మాజీ మండల అధ్యక్షుడు జహంగీర్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు నగేష్ మరియు కొంతమంది ముఖ్య నాయకులు పాల్గొనడం అయినది

## ఇంటింటి ప్రచారంలో కందుల దుర్గేష్‌కు అడుగడుగున జన నీరాజనం

### -తోడుగా బూరుగుపల్లి, బోగవల్లి



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల ఉమ్మడి వారి పాలెం ఓదూరివారి పాలెం ముత్యాల వారి పాలెం గ్రామాల్లో ఏప్రిల్ 23వ తేదీ మంగళవారం నిడదవోలు నియోజకవర్గ శాసనసభ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు జనసేన నియోజకవర్గం సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రజానీకం అడుగడుగున హారతులతో జననీరాజనం పట్టారు ఈ సందర్భంగా వారు ఒక ఓటు గాజు గ్లాస్ గుర్తుపై ఒక ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి జనసేన భాజపా అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరి కి కమలం పువ్వు గుర్తుపై అలాగే నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ గ్రామాల్లో భారీ సంఖ్యలో యువకులు మహిళలు హాజరై తమ అభిమానాన్ని చాటారు. భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీతో జనసేన తెదేపా కార్యకర్తలు కందుల దుర్గేష్ వెన్నంటి ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడంతో పాటు పలు దేవాలయాల్లో దైవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ భూపతిరాజు రవి వర్మ మండల టిడిపి అధ్యక్షులు అతికాల శ్రీను మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు ముక్కామల గ్రామ్ పార్టీ అధ్యక్షుడు వేంద్ర వెంకట రామమూర్తి ముక్కామల గ్రామ ఉపసర్పంచ్ వీరేష్ బాబు ముత్యాల రాము గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రేలంగి రాజేష్ యూనిట్ ఇంచార్జ్ నల్ల సురేంద్ర క్లస్టర్ ఇంచార్జ్ నల్లాకుల వెంకటేశ్వరరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు మండల తెలుగు యువత అధ్యక్షులు హనుమంత సుబ్రహ్మణ్యం తెదేపా జనసేన నాయకులు పోప్పప్పు నాగేశ్వరరావు పాల సత్య వీరాస్వామి ఉలుసు సౌజన్య నందిప శ్రీనివాస చక్రవర్తి సలాది శ్రీహరి నాగిరెడ్డి నాగేశ్వరరావు మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ మేడిచర్ల బుజ్జి రంగినీడి కట్లయ్య అక్కిన గంగాధర్ రాజు నందిగం శ్రీనివాస్ జక్కంశెట్టి మహి వెంద్ర సన్నీ ఓదూరి నరసింహస్వామి నరుకుల నాగరాజు ఉమ్మడి రాముడు తదితర గ్రామ మండల పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తోట నరసింహం నామినేషన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తీన్మార్ డప్పులతో, బైక్ ర్యాలీలతో భారీ జన సందోహంతో మంగళవారం మధ్యాహ్నం,1గంట సమయానికి రావులమ్మ అమ్మవారిని దర్శించుకుని అనంతరం నామినేషన్ వేశారు.నామినేషన్ అనంతరం విలేకరుల సమావేశంలో తోట నరసింహం మాట్లాడుతూ నేను ఓ పది పాయింట్స్ మేనిఫెస్టోలో పెట్టుకున్నాను అవి భారీగా కాకుండా మనం అమలు చేయదగినటువంటి వి ప్రజలకి అవసరం అయినటువంటి వి మేనిఫెస్టోలో పెట్టుకొని ముందుకు వెళుతున్నానని అన్నారు. ఈ భారీ జన సందోహం చూసి విజయానికి నాంది పలుకుతున్నట్టుగా అనిపిస్తుందని అన్నారు.

## నల్లమిల్లి తరపున నామినేషన్ దాఖలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తరపున తేతలి అబ్బుస్ రెడ్డి రిటర్నింగ్ అధికారి ఎమ్. మాధురికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనపర్తి అసెంబ్లీ స్థానం నుండి కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ తరఫున నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ వేసినట్లుగా తెలుస్తుంది. నామినేషన్ దాఖలు చేయుటకు అబ్బుస్ రెడ్డి వెంట నల్లమిల్లి కుమార్తె సనాతన, పార్టీ నాయకులు ఉన్నారు. బిజెపి తరఫున నల్లమిల్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున యాళ్ళ శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నూతిక పవన్ కుమార్, మరొక వ్యక్తి నామినేషన్ దాఖలు చేశారు.

## నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

## సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి

### -అనుమతులు లేకుండా
### ఎటువంటి ప్రచారం నిర్వహించరాదు
### - కలెక్టర్ డిఈవో మాధవీలత




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీలు, పోటిలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలను జారీ చెసే సమయంలో తప్పనిసరిగా జిల్లా మీడియా సమన్వయ పర్యవేక్షణ కమీటి ద్వారా తప్పనిసరిగా ఆమోదం పొందాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత మంగళ వారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఏప్రియల్ 18 నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతున్న దృష్ట్యా ఆయా నియోజక వర్గాల నుంచి పోటిలో నిలిచేందుకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెయ్యడం జరుగుతోందని అన్నారు. ఆ క్రమంలో పోటిలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలను చిత్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని, మార్గదర్శకాలను అనుసరించి ఖచ్చితంగా ముందస్తు అనుమతి మేరకు వాటినీ ప్రచారం చేసుకోవలసి ఉంటుంది అని స్పష్టం చేశారు. వీడియో వాహనాలలో ప్రచారం చెసే విధానంలో ప్రదర్శిస్తున్న వీడియో క్లిప్స్ కోసం ముందస్తు అనుమతి పొందడం తో పాటు ఆయా వివరాలూ కూడా వీడియో లో చూపాల్సి ఉంటుందనీ అన్నారు. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో, సినిమా థియేటర్ లు, లోకల్ ఛానెల్స్, శాటిలైట్ ఛానళ్ళు తదితర విభాగాల్లో ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. అనుమతులు లెకుండా ప్రచారం నిర్వహిస్తే వాటిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద పరిగణించడం జరుగుతుందనీ అని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలియ చేశారు.సామాజిక మాధ్యమాల్లో, ప్రతికల్లో వస్తున్న అనుకూల వార్తల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోందనీ తెలిపారు. ఆయా కథనాలు పై సంబంధిత అభ్యర్థుల ఈమెయిల్ ఐడికి, ఫోన్‌లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. వాటిపై 48 గంటల్లో గా వివరణ ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే నామినేషన్‌లు దాఖలు చేసే క్రమంలో వాటిపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు, అయినా కొందరు ముందస్తు అనుమతి పొందడం లేదని, అటువంటి వారిపై ఉల్లంఘన నోటీసులని సంబంధిత రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఛండీహోమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్(నాని),రాయవిజయ్‌కుమార్,సిబ్బంది కె.వి.డి. ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్,లోవ,శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
బుధవారం
24 ఏప్రిల్ 2024


## శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,32,78,743లు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకటసత్యనారాయణస్వామివారి దేవస్థానంలో హుండీలు లెక్కింపు నిర్వహించగా శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,32,78,743లు (1 కోటి 32 లక్షలు 78 వేల 743 రూపాయలు) యూఎస్ఏ డాలర్లు 122, సెంట్రల్ బ్యాంక్ ఆప్ కువైట్ డిన్నర్ 65 1/4, ఆస్ట్రేలియా డాలర్స్ 10, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ 175, యూరో 35, సౌదీ అరేబియా రియాల్స్ 5, బంగారం 25 గ్రాములు, వెండి 1 కేజీ 180 గ్రాములు లభ్యమయ్యాయని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.రామచంద్ర మోహన్, దేవస్థానం చైర్మన్ ఐ.వి. రోహిత్ మరియు దేవస్థాన అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భువనపల్లి గ్రామ వాస్తవ్యులు కోటగిరి వెంకట పాపారావు జ్ఞాపకార్థం వారి భార్య కోటగిరి రత్నకుమారి నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం ఏఈఓ దామెర్ల కృష్ణారావుకి అందజేశారు. దాతను కృష్ణారావు అభినందించారు.



# 'తెలుగుదేశం' పార్టీలో ఐక్యతా రాగం!

- అలక వీడిన మాజీ ఎమ్మెల్యే 'వంతల'
- అసంతృప్తి వాదులకు బుజ్జగింపులు
- న్యాయం చేస్తామని అధినేత హామీ
- కలిసి పనిచేస్తామంటున్న నాయకులు

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా కొత్త మహిళను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో రాజుకున్న అసమ్మతి సెగలు నెమ్మదిగా చల్లబడుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వంతల రాజేశ్వరి సీటు ఆశించి భంగపడిన తర్వాత నిరాశతో తెలుగు దేశం పార్టీ శ్రేణులు అయోమయ పరిస్థితిల్లో పడ్డాయి.అయితే పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసంతృప్తి వాదులకు న్యాయం చేస్తామనిఇచ్చిన హామీ, పార్టీ సీనియర్ నాయకులు సూచనలు, బుజ్జగింపులతోఅసమ్మతివాదులుఒక్కొక్కరు చల్లబడుతున్నారు. దీంతో రంపచోడవరం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతామని ప్రకటించారు. రంపచోడవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి కాకుండా కొత్త అభ్యర్థిని మిరియాల శిరీష దేవికి సీటు ప్రకటించడంతో అసంతృప్తితో రగిలిపోయింది. రాజేశ్వరి





ఆమె అనుచరులు వత్తిడి వల్ల రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తామని ప్రకటించారు. అయితే ఈలోగా పార్టీ సీనియర్ నాయకులు రంగ ప్రవేశం చేసి ఆమెకు తగిన న్యాయం చేసే విధంగా మాట్లాడారు. రంపచోడవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చెల్లబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జోన్ 1 కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీసాల రాజు, పార్టీ ప్రధాన నాయకులు సమన్వయం చేయడంతో రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తనవంతు కృషి చేసే విధంగా మాజీ ఎమ్మెల్యే వంతన రాజేశ్వరి ఒప్పుకోవడం జరిగిందన్నారు. దీనితో నియోజవర్గంలో తెలుగు తమ్ముళ్ల మదిలో నెలకొన్న ఆవేదనకు తెరపడినట్లు అయింది. ఇకపై నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసే విధంగా కార్యచరణకు అడుగులు మొదలైందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఒక పార్టీ నాయకుడు గృహంలో ఈమేరకు మంగళవారం సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీ, ఎటపాక మండలం పార్టీ ప్రెసిడెంట్ పుట్టి రమేష్, అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నచ్చి 30 కుటుంబాలు వైఎస్ఆర్ సీపీలో చేరిక



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని తులసిపాక ఈత గుంపు, సిరిసనపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మంగళవారం జడ్పిటిసి చిచ్చర మురళి, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, మండల కన్వీనర్ ఎగుమంటి రామలింగారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ఎంతో బాగున్నాయని పార్టీల కు కతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు మారుమూల గ్రామస్థాయి వరకు అందుతున్నాయని అన్నారు. ఇంటి వద్దకే పింఛన్లు, అమ్మబడి, రైతు భరోసా, పోడు భూములకు పట్టాలు వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ సీపీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబు నాయకత్వంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పోడియం కన్నయ్య, పోడియం దుర్గారావు, లక్ష్మయ్య, రామయ్య, అప్పారావు, శ్రీకాంత్, చిన్నక్క, భద్రమ్మ, వీరయ్య, గంగులు, భీమయ్య,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యుడు సవలం నరేష్, సర్పంచ్ లు కారం కన్నారావు, సవలం సత్తిబాబు, విప్లవ్ కుమార్, మడివి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రెబల్ అభ్యర్థిగా పెంకే శ్రీనివాస్ బాబా నామినేషన్



- మీడియా సమావేశంలో వెల్లడించిన బాబా
- తన అభిమానులు తరలిరావాలని పిలుపు

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా కాకినాడ రూరల్ నియోజకవర్గంనకు పెంకే శ్రీనివాస్ బాబా తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ విషయాన్ని బాబా మంగళవారం తన స్వగృహంలో విలేకరులకు తెలిపారు. బుధవారం ఉదయం పదిగంటల నుండి సర్పవరం రోడ్డులో ఉన్న శుభానికేతన్ స్కూల్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని తమ నామినేషన్ దాఖలు చేస్తానని బాబా చెప్పారు. గత 15 ఏళ్ల కాలం నుంచి టీడీపీ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా తనను అభ్యర్థిత్వం పరిగణించే అంశంలోకి తెలుగుదేశం తీసుకోకపోవడంతో తాను నిరాశకు లోనయ్యి రెబల్‌గా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. తనను కాకినాడ రూరల్ నియోజకవర్గం ఓటర్ల ఆశీర్వదించాలని బాబా కోరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వల్ల కాకినాడ రూరల్ సీటు బీసీల నుండి చేజారిందని బాబా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ములసా నాగేశ్వరరావు, ములసా బాబురావు, అడపా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో 5వ రోజు రెండు నామినేషన్లు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 53-రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5వ రోజు మంగళవారం రెండు నామినేషన్లు దాఖలు చేశారని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో 53 రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోటీ చేసేందుకు బిఎస్‌పి పార్టీ అభ్యర్థి ఒకరు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ అభ్యర్థి ఒకరు నామినేషన్లు దాఖలు చేశారు. వై.రామవరం మండలం గుర్తేడు పంచాయితీ అల్లూరిగడ్డ గ్రామానికి చెందిన కాకూరు కన్నపురెడ్డి తండ్రి ఎర్రయ్య అనే వ్యక్తి ఒక్క నామినేషన్ పత్రాన్ని సమర్పించడం జరిగింది. అలాగే ఏటపాక మండలం చెన్నంపేట గ్రామానికి చెందిన కుంజా శ్రీను తండ్రి కుంజా పడగయ్య ఒక నామినేషన్ పత్రం సమర్పించడం జరిగిందని రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ. జ్యోతి కృష్ణ, డిప్యూటీ తాసిల్దార్లు యన్.వివి సత్యనారాయణ, బి.రాజు, శివ, రామకృష్ణ, చైతన్య, విశ్వనాథ్, సరిత, బాలాజీ, శ్రీధర్, రవీంద్రబాబు, వీరభద్ర రావు, ఎ.సత్యనారాయణ, సీనియర్ సహాయకులు లక్ష్మణరావు, పాల్ బాబు అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు. నామినేషన్లు కార్యక్రమం సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గొల్లప్రోలులో ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత ఎన్నికల ప్రచారం





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం మంగళవారం ఆ పార్టీ శ్రేణులతో నాయకులతో కలిసి 17, 18, 19, 20 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా గొల్లప్రోలు ఈబీసీ కాలనీలో ఆంజనేయస్వామిని పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత దర్శించుకున్నారు. 17, 18, 19, 20 వార్డులలో ప్రజలు వంగా గీతకు బ్రహ్మరథం పడుతూ మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఓటు ఎంపీ ఓటు రెండు ప్యాన్ గుర్తుకే వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి గీత ప్రజలను అభ్యర్థించారు. అలాగే ప్రతి ఒక్కరిని ప్రతి ఇంటి వద్ద ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని వంగా గీత ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో ఆమె వెంట పిఠాపురం వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి విమలా బాబ్జి, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు మొ గలి అయ్యారావు, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు జ్యోతుల బీముడు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు అనిశెట్టి వెంకట సుబ్బారావు, పలువురు కౌన్సిలర్లు, గ్రామీణ ప్రాంతాల సర్పంచులు, ఎంపీటీసీలు, గృహసారథులు, స్కూల్ చైర్మన్లు, వివిధ పార్టీ క్యాడర్ సభ్యులు, వంగా గీతా మిత్ర మండల సభ్యులు సోమిశెట్టి రాంబాబు, దాసం చంటి, గంట అప్పలస్వామి, మున్సిపల్ చైర్మన్ భర్త గండేటి శ్రీరామచంద్రమూర్తి, వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మైనం రాజా, అధిక సంఖ్యలో మహిళలు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు గీత వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతోనే ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి

- 39వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజా క్షేమం కోసం ఖర్చు పెట్టడం తెలిసిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనించాలంటే తెలుగుదేశం జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని కాకినాడ సిటీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండబాబు బిజెపి రాష్ట్ర నాయకులు పైడా కృష్ణమోహన్, తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక 39 వ డివిజన్ నందు పర్యటించి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లును అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొండబాబు, పైడా కృష్ణమోహన్ లు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్ర పరిస్థితులు మారి రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనుంచి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గత ఎన్నికల పాదయాత్రలో జగన్ రెడ్డి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని జగన్ రెడ్డి 85 శాతం హామీలను ఎగ్గొట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీ పేరుతో హామీ ఇచ్చి దగా చేశాడని, యువతకు ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారని మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారని, ఇసుక రేట్లు నాలుగు రెట్లు పెంచి భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీశాడని, తాడేపల్లి ప్యాలెస్ కాసుల కక్కుర్తి కోసం నాసిరకం మద్యంతో 35 లక్షల మంది ఆరోగ్యాలను నాశనం చేశాడని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడు వీరు, నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ సూర్య దీపిక, కొండమూడి సత్యనారాయణ, జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, అరిపిరాల శ్రీనివాస్ హరి, వానపల్లి హరి, కాజా, శంకర్, అనిల్, సతీష్, అశోక్, సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామివారి చక్రస్నానం

- భక్తులతో పోటెత్తిన వాడపల్లి క్షేత్రం
- వైభవంగా జరుగుతున్న కళ్యాణోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా భాసిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా ఆరవరోజు స్వామివారి చక్రస్నానం కార్యక్రమం గౌతమీ గోదావరిలో గురువారం ఘనంగా జరిగింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో సన్నాయి మేళతాళాలతో తోడ్కొని వెళ్లి గౌతమి గోదావరి చెంతన స్వామివారి చక్రస్నాన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో మేలుకొలుపు, తీర్థబిందె తెచ్చుట, నిత్యార్చన, నిత్యహోమములు, దిగ్దేవతా బలిహరణము, నీరాజన మంత్రపుష్పములు, ప్రధాన హోమములు, మహాశాంతిహోమములు, మహాపూర్ణాహుతి, శ్రీ స్వామివారికి పవిత్ర గౌతమీ నదీ తీరాన చక్రస్నానం, అవభృథోత్సవం, బాలభోగనివేదన, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పర్యవేక్షించారు.

# కొవ్వూరులో వైసీపీకి పెద్ద షాక్

- వైసీపీలో కార్యకర్తకు సరైన గుర్తింపు లేదు..తిరుమలశెట్టి మౌళి
- నిస్వార్థ ప్రజా సేవకుడు పవన్ కళ్యాణ్... జనసేన మండల అధ్యక్షుడు కరెడ్ల
- పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరిన కొవ్వూరు వైసీపీ సీనియర్ నాయకులు,వార్డు మెంబర్లు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కొవ్వూరు గ్రామంలో రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవింద్ సమక్షంలో వైసీపీ సీనియర్ నాయకులు తిరుమలసెట్టి వెంకటేశ్వర రావు, మరియు తిరుమలసెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు వైసీపీ 7వ వార్డు మెంబర్ రెడ్డి ముసలయ్య, 13వ వార్డు మెంబర్ కాకి ముసలయ్య మరియు ఆ పార్టీకి చెందిన గ్రామ పెద్దలు, యువకులు సుమారు 100 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నేడు కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి %డ% బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు .వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ వైసీపీ పార్టీలో కార్యకర్తకు సరైన గుర్తింపు లేదని యువతకు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో సముచితమైన స్థానం ఉంటుందని జనసేన జరిగిందన్నారు. మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని, వైసిపి పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

Regd No. ABC-CS/006/2015

**(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)**

**పబ్లిక్ నోటీసు**

ఈ ప్రకటనలోనివారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థి పై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపుగా లిఖితపూర్వకంగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

| వ.నెం. | పేరు మరియు ప్రస్తుత చిరునామా | స్థిరాస్థి వివరములు |
|---|---|---|
| 1. | Mr. Gorthi Ramakrishna<br>S/o. Venkata Subrahmanyam<br>G.L. No. : 77479<br>Old D.No : 1-85, New D.No : 1-283, Ramalayam Veedhi, Ankampalem, Atreyapuram (M), Konaseema Dist - 533236<br>Ph. No : 9866393132 | An extent of total 187 Sq. Yards out of which an extent of 124.66 Sq.Yards or 102.92 Sq. meters vide doc. No : 1039/ 2016 & 965/2023 of house site with RCC Roof Ground Floor building situated at Ankampalem Vide R.S. No : 280/1, Ward No : 2, Assessment No : 283<br>Old D.No : 1-85, New D.No : 1-283, Ramalayam Veedhi, Ankampalem, Atreyapuram (M), Konaseema Dist - 533236<br>Value of Rs. 13.95 Lakhs. |

Kakinada
23.04.2024

**Branch Manager**
P.S.N.M.Srikanth
Cell : 9281029464/9885547599